క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

వజ్రపుకొత్తూరు రూరల్: గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అక్కుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పాపారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ఈనెల 6 నుంచి ప్రారంభం కాగా ఫిబ్రవరి 4తో గడువు పూర్తవుతుందని తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తక్షణ సాయం అందజేత



తక్షణ సాయం అందజేస్తున్న నాయకులు, అధికారులు

సంతబొమ్మాళి: మండలంలోని మరువాడ పంచాయతీ చిన్నమరువాడ గ్రామానికి చెందిన చొక్కర దమయంతి మరణించడంతో వైఎస్సార్ బీమా తక్షణ సాయం బుధవారం అందజేశారు. రూ.10 వేల నగదును నామిని చొక్కర నీలమ్మకు ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గంట ఈశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



మంచినీటి సరఫరా ప్రారంభిస్తున్న దృశ్యం

పలాస: మండలంలోని లొద్దభద్ర గ్రామ ప్రజలకు ఎట్టకేలకు తాగునీటి సమస్య పరిష్కారమైంది. గ్రామంలో కొత్తగా ఒక ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించారు. దానికి అనుగుణంగా ప్రతి ఇంటికీ నీరు సరఫరా అయ్యేలా పనులు చేపట్టి, బుధవారం నుంచి మంచినీటి సరఫరా ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సద్గుణ, వైఎస్సార్‌సీపీ నేతలు ఉంగ సాయికృష్ణ, చింతాడ మాధవరావు, దువ్వాడ రవి, కొర్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పిన ద్విచక్ర వాహనం

● వ్యక్తి దుర్మరణం



రాజా మృతదేహం

సంతబొమ్మాళి: నౌపడ గ్రామానికి చెందిన బొంగు రాజా (38) రోడ్డు ప్రమాదంలో బుధవారం ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు, పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. స్వగ్రామం నౌపడ నుంచి కోటపాడు అత్తవారికి ఇంటికి రాజా ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా హనుమంతునాయుడుపేట గ్రామం వద్ద మలుపులో అదుపుతప్పి రోడ్డుకు పక్కలో ఉన్న పొలంలో పడిపోయాడు. దీంతో తలకు, ముఖంపై బలమైన గాయాలతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఇతనికి భార్య దివ్య, ఇద్దరు పిల్లలు పాప (8), బాబు (6) ఉన్నారు. సంఘటనపై నౌపడా ఏఎస్సై మెట్ట చంద్రరావు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఏఎస్సై మాట్లాడుతూ.. హెల్మెట్ పెట్టుకోక పోవడంతో తలకు బలమైన గాయమైందన్నారు.

సీఎంఆర్ఎఫ్ అందజేత



సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు రూ.5.50 లక్షల చెక్కు అందజేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: మండలంలోని చీపుర్లపాడు పంచాయతీ ఊడికిలపాడు గ్రామానికి చెందిన వికలాంగుడు నేతింటి సూర్యనారాయణ, సంతబొమ్మాళి మండలం కోటపాడుకు చెందిన గాలి కృష్ణారావు, నందిగాం మండలం కనితి వూరుకు చెందిన గేదెల సింహాచలంకు ప్రభుత్వం నుంచి సీఎంఆర్ఎఫ్ మంజూరైంది. దీంతో వారికి చెక్కులను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ టెక్కలిలో బుధవారం అందజేశారు. కార్యక్రమంలో టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి, ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ,వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, ఎర్ర చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక భేటీ



మంత్రి అప్పలరాజును సత్కరిస్తున్న మెంటాడ స్వరూప్

కాశీబుగ్గ: మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును పలాసలోని క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడిగా ఎంపికైన మెంటాడ స్వరూప్ మర్యాదపూర్వంగా బుధవారం కలిశారు. ఆయనతో పలువురు నాయకులు ఉన్నారు.

ఆడవాళ్లు మీకు జోహార్లు

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఆర్థికాభివృద్ధితో పాటు ఉన్నత లక్ష్యాలు అధిరోహించాలన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలను సన్మానించారు. అలాగే పలు రకాల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



వజ్రపుకొత్తూరు రూరల్: మహిళలతో మాట్లాడుతున్న ఐద్వా నాయకురాలు సుగుణవతి



మందస: ప్రతిభ కనబర్చిన మహిళలను సన్మానిస్తున్న దృశ్యం



కంచిలి: పశువైద్యాధికారి శిరీషను సన్మానిస్తున్న ఏపీఎం ఉమారాణి తదితరులు



ఇచ్ఛాపురం: మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లను సన్మానిస్తున్న పిరియా సాయిరాజ్ తదితరులు



టెక్కలి: ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు



టెక్కలి: ప్రజా చైతన్య కళా సమితి ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి హరిత ముఖ్య అతిథిగా విద్యార్థినులతో జాతీయ జెండా ర్యాలీ



కవిటి: ఎంఎంఎస్ సిబ్బందిని సత్కరిస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం: సీఐ కార్యాలయంలో మహిళా పోలీసులను సత్కరిస్తున్న దృశ్యం



టెక్కలి రూరల్: నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న అభయం యువజన సేవా సంఘం సభ్యులు



కాశీబుగ్గ: బీఆర్‌ఏయూ పాలక మండలి సభ్యురాలు పద్మజను సత్కరిస్తున్న దృశ్యం



కంచిలి: అనాథ, వృద్ధ మహిళలకు చీరలు, భోజనం పంపిణీ చేస్తున్న మహిళా ఉపాధ్యాయులు



ఇచ్ఛాపురం రూరల్: మహిళా పోలీసులను సత్కరిస్తున్న ఎస్ఐ ఇతర సిబ్బంది



పలాస: మహిళా ఉద్యోగస్తులను సన్మానిస్తున్న అధికారులు



టెక్కలి రూరల్: విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతున్న జేసీ నవీన్ కుమార్



వజ్రపుకొత్తూరు రూరల్: మహిళా ఉద్యోగులకు సన్మానం చేస్తున్న బ్యాంక్ అధికారులు



కాశీబుగ్గ: పాతపట్నం మాజీ ఎమ్మెల్యే పగడాలమ్మను సత్కరిస్తున్న పలాస లయన్స్ వనితా విభాగ సభ్యులు



మందస: ఉత్తమ మహిళా అవార్డు అందుకుంటున్న మాజీ సర్పంచ్ హిమవతి

• రంగుల సంబరం



పలాస: రామకృష్ణాపురంలో విద్యార్థుల ప్రదర్శన



వజ్రపుకొత్తూరు రూరల్: సీతాపురంలో చిన్నారుల కేరింత



కంచిలి: మండపల్లి వానప్రస్థాశ్రమంలో హోలీ వేడుకలు



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో హోలీ వేడుకలు



ఇచ్ఛాపురం: హోలీ సంబరాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తదితరులు



కవిటి: రామయ్యపుట్టుగలో హోలీ వేడుకల్లో చిన్నారుల ఆనందం

హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. బుధవారం రంగుల పండగను ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో ఆనందంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకొని సందడి చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ఉత్సాహంగా గడిపారు.

– సాక్షి నెట్‌వర్క్

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న న్యాయమూర్తి రాము

సోంపేట: మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమని జూనియర్ సివిల్ జడ్జి ఎ.రాము అన్నారు. స్థానిక మహిళా సమాఖ్య మందిరంలో న్యాయ విజ్ఞాన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా చట్టాలు, హక్కుల గురించి తెలియజేశారు. బాల్య వివాహాలు చేయడం వలన కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం ప్రమీల, వెలుగు సిబ్బంది, వీవోఏలు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని హరిపురంలో జెమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జనరల్ మెడిసన్ విభాగం స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.శ్రావ్య, జనరల్ మెడిసన్ సీహెచ్ ప్రశాంతిలు 132 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చల్లా కృష్ణారెడ్డి, తిప్పన కృష్ణారెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవానికి శ్రీకారం



టెక్కలి: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తదితరులు

● ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సదస్సుతో రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన సదస్సు విజయవంతం కావడంతో స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విజయోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సదస్సుకు పారిశ్రామిక దిగ్గజాలు రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో భావనపాడు పోర్టుతో టెక్కలి నియోజకవర్గం పారిశ్రామిక హబ్‌గా మారనుందన్నారు. దీనివలన ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దువ్వాడ వాణి, ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, నాయకులు చింతాడ గణపతి, బాడాన మురళీ, బోయిన నాగేశ్వరరావు, యర్ర చక్రవర్తి, బి.హరి, ప్రధాన రాజేంద్ర, ఎం.గోపాలకృష్ణ, కె.సంజీవ్, డి.రామకృష్ణారెడ్డి, జె.జయరాం, పి.మోహన్, ఎస్.శంకర్, సాబతో, టి.ఆదినారాయణ, బి.గోపాల్, రవికుమార్ గాంధీ, ఎస్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గ్రామాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పాతనౌపడ గ్రామంలో పాతనౌపడ, పెద్ద రోకళ్లపల్లి పంచాయతీల పరిధి గ్రామ వలంటీర్లు, గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అందజేస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దువ్వాడ వాణి, ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, ఎంపీటీసీ అప్పలరెడ్డి, నాయకులు డి.లోకేశ్వర్‌రెడ్డి, ఆర్.మురళీరెడ్డి, బి.హరి, ఎస్.మోహన్, జె.యోగేశ్వర్‌రెడ్డి, నాగేశ్వరరావు, సీహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు గుర్తించాలి

కోటబొమ్మాళి: గృహ సారథులు గ్రామాల్లోని సమస్యలను గుర్తించాలని దువ్వాడ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని ఎలమంచిలి, గంగరాం సచివాలయాల పరిధిలో గృహ సారథులు, కన్వీనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ, సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, సర్పంచ్‌లు కవిటి రామరాజు, బమ్మిడి గణపతి, నూక సత్యరాజ్, కాళ్ల సంజీవరావు, ఎస్.జనార్దన, ఎస నారాయణ రావు, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

60 మందికి కంటి వైద్య పరీక్షలు

కంచిలి: మండలంలోని గోకర్ణపురం గ్రామ సచివాలయంలో హెల్పేజ్ ఇండియా వారి సౌజన్యంతో సోంపేట ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్రవైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా 60 మందికి పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ యారడి ఆనందరావు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

మందస: పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని హరిపురం, భేతాళపురం పశు వైద్యాధికారులు దువ్వాడ శ్రీకాంత్, కిల్లి ఉమాభారతి సూచించారు. మండలంలోని పలు ప్రాంతాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల స్పెషల్ డ్రైవ్ బుధవారం నిర్వహించారు. టీకాలతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వి.లక్ష్మి, ధర్మేంద్ర, బాలకృష్ణ, కల్యాణ్, హరికృష్ణ, భాస్కరరావు, కూర్మారావు, పురుషోత్తం, మొబైల్ అంబులెన్స్ డాక్టర్ సంతోషి, సిబ్బంది ఉమ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణా నేరం

కవిటి: అక్రమంగా మద్యం, గంజాయి రవాణా చేయడం నేరమని ఇచ్ఛాపురం సీఐ ఆర్‌ఈసీహెచ్ ప్రసాద్ అన్నారు. మండలంలోని ఇద్దివానిపాలెంలో గ్రామస్తులకు బుధవారం అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కె.రాము హెచ్చరించారు.

విద్యార్థుల ఔదార్యం

పలాస: మండలంలోని రామకృష్ణాపురం వద్దనున్న సత్యసాయి విద్యా విహార్ విద్యార్థులు ఔదార్యాన్ని చాటుకున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తాము దాచుకున్న డబ్బులతో హరిపురం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న రోగులకు పులిహోరా, పండ్లు పంపిణీ బుధవారం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి, ఆస్పత్రి వైద్యురాలు స్వరాజ్యలక్ష్మి, శుభశ్రీ, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

టెక్కలి: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు అన్నారు. కళాశాలలో యాస్పైర్ 2023 సాంకేతిక సదస్సు కార్యక్రమాల్లో భాగంగా గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న క్రీడా సంబరాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా క్రికెట్, వాలీబాల్, ఖో–ఖో, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, లాంగ్ జంప్, షార్ట్‌పుట్, బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ తదితర క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, యాస్పైర్ కో–ఆర్డినేటర్ యు.డి.ప్రసన్న, పి.వి.మురళీధర్, ఎస్.లక్ష్మణమూర్తి, టి.మురళీమోహన్, జె.తేజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం



మందస: గిరిజన ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు పలు గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి కరపత్రాలు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం: ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్



సంతబొమ్మాళి: మర్రిపాడులో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ వసంతరెడ్డి తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: పట్టభద్రులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సోంపేట: పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న సాయిరాజ్